నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

శుక్రవారం 27 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 27, 2023

NIRMAL

పేజీలు : 12
PAGES




నిర్మల్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

# హస్తం.. రైతన్న వ్యతిరేక పార్టీ

**సీఈసీకి ఫిర్యాదుతో మరోసారి రుజువైంది..**

- రైతుబంధును అడ్డుకుంటున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- మహేశ్వర్‌రెడ్డి రౌడీ రాజకీయాలను సహించేది లేదు
- దసరా ఉత్సవాల్లో ఆయన తీరుపై ప్రజలు అసహ్యించుకుంటున్నారు
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

.. మధ్యపేజీలో



తాంసి మండల కేంద్రంలోని ప్రచార సమావేశంలో కోలాటాలు ఆడుతున్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్, ఎమ్మెల్యే జోగు రామన్న

# ప్రచార పండుగ

**ఫెస్టివల్ వేళ పల్లెల్లో హోరెత్తిన క్యాంపెయిన్**

- ఇంటికొచ్చిన వారిని కలుస్తూ ఓట్ల అభ్యర్థన
- గడప గడపకూ వెళ్తూ.. ఆప్యాయంగా పలకరిస్తూ..
- భారీ బైక్ ర్యాలీలు.. మంగళ హారతులతో స్వాగతం

**పల్లెలు, పట్టణాల్లో** బతుకమ్మ, దసరా పండుగల వేళ ప్రచారం హోరెత్తింది. పట్టణాల నుంచి పల్లెటూళ్లకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. మహిళలు అభ్యర్థులకు మంగళహారతులతో స్వాగతం పలికారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో నిర్వహించిన మండల సమావేశానికి బోథ్ బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న, బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ గొడం నగేశ్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డిలు హాజరయ్యారు. నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని సూర్యపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.



మధ్యపేజీలో

కుంటాల : సూర్యపూర్‌లో ఓటరుకు మ్యానిఫెస్టోను అందిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి

# సీఎం బ్రేక్‘ఫాస్ట్’

- దసరా కానుకగా అన్ని పాఠశాలల్లో ప్రారంభం
- ఇప్పటికే పలు స్కూళ్లలో మొదలు
- ఉమ్మడి జిల్లాలో 2.56 లక్షలమందికి ప్రయోజనం
- తల్లిదండ్రులు, విద్యార్థుల్లో హర్షం

..2లో



**సర్కారు బడుల్లో** చదివే నిరుపేద విద్యార్థుల కడుపునింపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ‘సీఎం బ్రేక్ ఫాస్ట్’ వేగంగా అమల్లోకి వచ్చింది. ఇప్పటికే అన్నిచోట్ల రుచికరమైన మధ్యాహ్న భోజనం పెడుతుండగా, తాజాగా.. అన్ని రకాల పోషకాలతో కూడిన అల్పాహారం అందిస్తున్నది. ఇచ్చిన మాట ప్రకారం దసరా కానుకగా అన్ని పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 2.56 లక్షల మందికి ప్రయోజనం చేకూరనున్నది. ఎయిడెడ్, మోడల్ స్కూళ్లతో పాటు మదర్సాల్లోనూ దీనిని వర్తింపజేయనుండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

*- మంచిర్యాల, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



- ‘హస్తం’ అక్కసు

పెంబి : మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు

# కర్షక విరోధి.. కాంగ్రెస్

## రైతులకు పెట్టుబడి గోస తీర్చే రైతుబంధు ఆపేయాలని ఫిర్యాదు

- సీఈసీకి లేఖరాసిన ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం

**కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధి** బట్టబయలైంది. రైతు వ్యతిరేక పార్టీ అని రుజువైంది. నీచ రాజకీయాలు కూడా తేటతెల్లం అయ్యాయి. ఆదరణ కోల్పోయిన ఆ పార్టీ అన్నదాతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. ఇప్పటికే టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఎందుకు? మూడు గంటలు సరిపోదా.. అని కర్షకులపై తనకున్న అక్కసును వెళ్లగక్కాడు. ఈ వ్యాఖ్యలతో అప్పట్లో పెద్ద దుమారమే లేసింది. తాజాగా.. ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే యాసంగికి సంబంధించి రైతుబంధు, దళితబంధును కూడా ఆపేయాలని కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ)కి లేఖ రాయడంపై రైతన్నలు మండిపడుతున్నారు. బీఆర్‌ఎస్ సర్కారు ఇస్తుంటే.. కాంగ్రెస్ నాయకులకు ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నదాతలు హెచ్చరిస్తున్నారు.

*- ఆదిలాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ)*

.. మధ్యపేజీలో

### రైతులు కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు..



కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడ్డాం. విత్తనాలు, ఎరువుల కోసం లాఠీ దెబ్బలు తిన్నాం. కరెంటు కోతలతో చేతికొచ్చిన పంట నష్టపోయాం. సాగునీరు లేక, కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేసేవారు దిక్కులేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకున్నాం. తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటు, పంటల కొనుగోళ్లతో వ్యవసాయం లాభసాటిగా మారింది. రైతుబంధు ఆపాలని కాంగ్రెసోళ్లు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉంది. రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం.

*- వెంకట్‌రెడ్డి, రైతు, కజ్జర్ల, తలమడుగు*



ఇంద్రవెల్లి : కాంగ్రెస్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు